ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్ లోని జేవర్ లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు.
2. ప్రపంచ ఆర్థిక భద్రతకు స్వేచ్ఛాయుత నౌకాయానం అత్యంత కీలకమని కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఉద్ఘాటించారు.
3. నకిలీ పత్రాల ఆధారంగా ఓటర్ల జాబితాలో చేరిన వారి పేర్లను తొలగించడమే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.
5. ఐపీఎల్ 19వ సీజన్ లో భాగంగా ఈరోజు బెంగళూరులో జరగనున్న మొదటి మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి.

--------------------------

**PM MODI- NOIDA AIRPORT**

ఉత్తరప్రదేశ్ లోని జేవర్ లో నిర్మించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు. సుమారు 11 వేల 200 కోట్ల రూపాయల వ్యయంతో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేశారు. పర్యావరణ హితంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందించారు. దేశంలోని అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ప్రాజెక్టులలో నోయిడా విమానాశ్రయం ఒకటి. ఇది ఎటువంటి కర్బన ఉద్గారాలను విడుదల

చేయదు. భారత్ ప్రపంచ విమానయాన కేంద్రంగా ఎదగడంలో ఈ విమానాశ్రయ ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ దేశంలోని విమానాశ్రయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, ప్రాంతీయ, అంతర్జాతీయ అనుసంధానాన్ని పెంచుతుంది.

**NSD**

----------------------------

**PM - MERA BOOTH SABSE MAJBOOTH**

'మేరా బూత్ సబ్సే మజ్బూత్' కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 30న అస్సాం, పుదుచ్చేరి బీజేపీ కార్యకర్తలతో ప్రసంగిస్తారు. గత దశాబ్ద కాలంలో అస్సాం సాధించిన ప్రగతి అందరికీ కనిపిస్తోందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమా పోస్టులో పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అస్సాం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనుల కారణంగా, ప్రజలు మరో ఐదేళ్ల పాటు డబుల్ ఇంజిన్ ఎన్‌డీఏ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని  నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో పుదుచ్చేరి ప్రజల ఆకాంక్షలను ఎన్‌డీఏ ప్రభుత్వం నెరవేర్చిందని నరేంద్ర మోదీ మరొక పోస్ట్ లో పేర్కొన్నారు. పుదుచ్చేరి పార్టీ కార్యకర్తలతో మాట్లాడేందుకు తాను ఎంతో ఉత్సాహంగా ఉన్నానని  నరేంద్ర మోదీ తెలిపారు.

**NSD**

----------------------------

**JAISHANKAR-G7 MINISTERS**

ప్రపంచ ఆర్థిక భద్రతకు స్వేచ్ఛాయుత నౌకాయానం అత్యంత కీలకమని కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఉద్ఘాటించారు. ఫ్రాన్స్ లో జరుగుతున్న జి7 విదేశాంగ మంత్రుల సమావేశంలో నిన్న మంత్రి పాల్గొన్నారు. సమావేశంలో, క్రిటికల్ మినరల్స్ వాల్యూ చైన్ సహకారాన్ని విస్తరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తాను అభినందించానని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు - ఉగ్రవాద సంబంధాల వల్ల కలిగే ముప్పు గురించి చర్చించానని తెలిపారు. వివిధ దేశాల సార్వభౌమాధికారం, అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఇతర సవాళ్లపై మంత్రులు చర్చించినట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా

అంతకుముందు, అమెరికా స్టేట్ సెక్రటరీ మార్కో రూబియోతో డాక్టర్ జైశంకర్ సమావేశమయ్యారు.

**NSD**

---------------------------

**GOYAL-WTO MEETINGS**

ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్ణయాధికార ప్రక్రియను పునరుద్ధరించాలంటే నమ్మకాన్ని పునర్నిర్మించాల్సిన అవసరముందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. కామెరూన్ లో నిన్న జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ 14వ మంత్రివర్గ సమావేశంలో పీయూష్ గోయల్ పాల్గొన్నారు. సంస్థాగత చట్రం పటిష్టంగా, సభ్య దేశాల ఉమ్మడి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నప్పుడే నిజమైన బహుళ పక్ష వాణిజ్య వ్యవస్థ వర్ధిల్లుతుందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు గల కారణాలను అర్థం చేసుకుంటూ, సమగ్రమైన, నిర్మాణాత్మకమైన సమీక్షను చేపట్టడం ముఖ్యమని అన్నారు. ఈ చర్చలు పారదర్శకంగా, సభ్య దేశాల నేతృత్వంలో సాగాలని మంత్రి పేర్కొన్నారు.

**S/B – GOYAL - WTO**

**NSD**

---------------------------

**LAW JUSTICE-CONSULTATION**

కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'డిజైనింగ్ ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ఫర్ హోలిస్టిక్ యాక్సెస్ టు జస్టిస్' (DISHA) పథకం కింద, రేపు న్యూఢిల్లీలో టెలీ-లా జాతీయ సదస్సు 2026 ను నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. సాంకేతికత ఆధారిత న్యాయ సేవతో సామాన్యులకు న్యాయం చేకూర్చడం, న్యాయ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. విధానపరమైన చర్చలు, భాగస్వాముల మధ్య సమన్వయం, జాతీయ స్థాయిలో

సమగ్ర సమాచార మార్పిడికి ఈ సదస్సు ఒక వేదికగా నిలుస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. వీడియో కాన్ఫరెన్సింగ్, టెలిఫోన్ ద్వారా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు న్యాయ సలహాలు అందించడంలో టెలీ-లా కీలక పాత్ర పోషిస్తోంది.

**NSD**

---------------------------

**SHAH - SIR**

నకిలీ పత్రాల ఆధారంగా ఓటర్ల జాబితాలో చేరిన వారి పేర్లను తొలగించడమే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన ఒక ప్రైవేట్ మీడియా సమావేశంలో ప్రసంగిస్తూ, ఓటర్ల జాబితాల సమగ్రతను, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడమే ఈ ప్రక్రియ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తమిళనాడు, కేరళం వంటి పలు రాష్ట్రాల్లో ఎటువంటి అభ్యంతరాలు లేకుండానే SIR ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగిందని, పశ్చిమ బెంగాల్ నుంచి మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు.

**S/B – AMIT SHAH – SIR**

**NSD**

---------------------------

**SHAH- WEST ASIA**

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా అంతరాయాలు ఏర్పడ్డా, భారత్ లో జనజీవనంపై ఎలాంటి ప్రభావం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈ సంక్షోభాన్ని దేశం సమర్థవంతంగా ఎదుర్కొందని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా పెట్రోలియం నిల్వలను పటిష్టం చేసేందుకు, భద్రపరిచేందుకు ప్రభుత్వం తీసుకున్న నిరంతర చర్యల వల్ల ఇంధన సరఫరాలో స్థిరత్వం చేకూరిందని తెలిపారు. పలు దేశాల్లో ఇంధన ధరలు భారీగా పెరిగినప్పటికీ, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలపై ఎలాంటి ప్రభావం లేదని ఉద్ఘాటించారు.

అనేక దేశాలు ఇంధన వినియోగంపై తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, ఈ సంక్షోభ సమయంలో భారత్ స్థిరంగా నిలిచిందని అమిత్ షా అన్నారు.

**S/B – AMIT SHAH**

**NSD**

----------------------------

**PM-MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 132వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్ సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ 19వ సీజన్ ఈరోజు బెంగళూరులో ప్రారంభం కానుంది. చిన్నస్వామి స్టేడియంలో జరగనున్న మొదటి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ మెగా టోర్నమెంట్ మే 31వ తేదీ వరకు కొనసాగుతుంది. RCB కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ సారథ్యంలో తమ సొంత గడ్డపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టైటిల్ డిఫెన్స్ ను ప్రారంభించనుంది. ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమిన్స్ గాయం కారణంగా దూరం కావడంతో, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇషాన్ కిషన్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

**NSD**

---------------------------

**IRAN HORMUZ**

హోర్ముజ్ జలసంధి ద్వారా మానవతా సాయం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాను వేగవంతం చేసేందుకు ఇరాన్ అంగీకరించింది. తమ అణు కేంద్రాలపై దాడులు జరుగుతున్నప్పటికీ, మానవతా సాయం, వ్యవసాయ రవాణా నౌకలను అనుమతించాలన్న ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తిని టెహ్రాన్ ఆమోదించిందని జెనీవాలోని ఇరాన్ రాయబారి అలీ బహ్రేనీ తెలిపారు.

**NSD**

---------------------------

**NEPAL - OLI ARREST**

గతేడాది నేపాల్ లో జరిగిన Gen Z నిరసనల హింసాకాండలో ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై నేపాల్ మాజీ ప్రధాన మంత్రి కె.పి. శర్మ ఓలీని ఈ ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు.

**NSD**

---------------------------

**NEELAM DP-I 28.03.2026**
**PM-MERA BOOTH SABSE MAZBOOT**

Prime Minister and Senior BJP Leader Narendra Modi will address the party workers of Assam and Puducherry under Mera Booth Sabse Mazboot Samvaad via Namo App on the 30th of this month. In a social media post, Mr Modi said that Assam's progress in the last decade is for everyone to see, and the state is known for its developmental strides across sectors. Mr Modi further noted that due to the development work, people are all set for five more years of the double-engine NDA government.

In an another post, Mr Modi noted that the double-engine NDA

Government has fulfilled the aspirations of the people of Puducherry over the last 5 years. He expressed his excitement to interact with the party workers of Puducherry.

**SAKLEN/1058**

**SWATI MP-I 28.03.2026**

**JAISHANKAR-G7 MINISTERS**

External Affairs Minister Dr S Jaishankar has underscored the importance of freedom of navigation for global economic security, during the G7 Foreign Ministers' Meeting in France. In a social media post, Dr Jaishankar said, at the meeting, he appreciated the ongoing steps to expand cooperation along its value chain on critical minerals and discussed the threat of narco - terror linkages. He noted that the Ministers discussed cross-cutting threats and sovereignty, during the meeting.

Earlier, the External Affairs Minister met United States State Secretary Marco Rubio and had productive talks on the sidelines of the meeting. During his meeting with his Saudi Arabian counterpart Faisal bin Farhan, Dr Jaishankar appreciated Mr Farhan's assessments on West Asia and also discussed bilateral cooperation between the two countries. The External Affairs Minister also met Italian Deputy Prime Minister and Foreign Minister Antonio Tajani, Vice-President of European Commission Kaja Kallas, Ukrainian Foreign Minister Andrii Sybiha and Foreign Minister of Germany Johann Wadephul.

**CB/VISHNU/RISHU/0636**

**NEPAL-OLI ARREST**

Former Nepal Prime Minister KP Sharma Oli was arrested this morning over his alleged involvement in last year's deadly Gen Z protests. His arrest comes a day after Balendra Shah took oath as the country's youngest Prime Minister. According to the Chief of the District Police Range in Bhaktapur, Superintendent of Police (SP) Surya Bahadur Khadka, the former Prime Minister was arrested from his residence.

Former Home Minister Ramesh Lekhak was also detained along with Mr Oli.

A probe panel in the country this week had recommended

prosecuting 74 year old former Prime Minister KP Sharma Oli,  for failing to stop the violent crackdown on anti-corruption protests.

The arrest comes just a day after Prime Minister Balendra Shah's cabinet was sworn in, after the first elections in the Himalayan Nation since the 2025 uprising that ousted Former Prime Minister Oli.

**<><>SWETA SINGH/KATHMANDU/MAIL/0744 HRS**

**SWATI MP-I 28.03.2026**

**PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani tomorrow at 11 AM. It will be the 132nd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast. <><><>

**SUPARNA/0818 HRS**

**SWATI::AARTI MP-II 28.03.2026**

**NEELAM DP-I 28.03.2026**

**LAW JUSTICE-CONSULTATION**

Ministry of Law and Justice will organise the National Consultation 2026 under the Tele-Law initiative of the Designing Innovative Solutions for Holistic Access to Justice (DISHA) Scheme tomorrow in New Delhi. Vice-President C P Radhakrishnan will attend the event. The Ministry said the consultation is being convened as part of the Department’s continued efforts to strengthen access to justice through technology-enabled legal services and to provide a national platform for informed deliberations, policy dialogue, and stakeholder engagement.

**<><>ANKIT/RISHU/1115**